This Question Paper contains 4 Printed Pages.

# 15T(A)

## MATHEMATICS, Paper - I

*(Telugu version)*

**(Parts A and B)**

***Time : 2 hrs. 45 min.]*** ***[Maximum Marks : 40***

సూచనలు :

1. సమాధానములు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నపత్రమును క్షుణ్ణముగా చదివి అవగాహన చేసుకోండి. ఇలా ప్రశ్నపత్రములోని ప్రశ్నలన్నింటిని చదువుకొనుటకు మీకు **15** ని॥ సమయము ఇవ్వబడినది.
2. ***Part -A*** లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు విడిగా జవాబు పత్రంలో రాయండి.
3. ***Part-B*** లో ఇచ్చిన అన్ని ప్రశ్నల సమాధానాలను ప్రశ్నపత్రములోనే రాసి ***Part-A*** జవాబు పత్రముతో జతచేయవలెను.

---

## Part - A

***Time : 2.00 Hours*** ***Marks : 35***

సూచనలు : *(i)* *Part -A* లో ఇచ్చిన I, II, III సెక్షన్‌లలోని అన్ని ప్రశ్నలకు సమాధానాలు జవాబు పత్రంలోనే రాయండి.

*(ii)* సెక్షన్ III లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఇవ్వబడింది. కావున 14 నుండి 17 వరకు ఉన్న ప్రశ్నలకు సమాధానము రాసేటప్పుడు ప్రతి ప్రశ్నలో ఏదేని ఒకదానిని ఎన్నుకొని సమాధానం రాయండి.

### SECTION - I

*(Marks : 7×1=7)*

సూచనలు : *(i)* ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

*(ii)* ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

**1.** (1, 5) మరియు (5, 8) బిందువుల మధ్య దూరము కనుగొనండి.

**2.** $\log_{10} 385$ ని విస్తరించి రాయండి.

3. పరిమిత సమితి, అపరిమిత సమితులకు ప్రతీదానికి ఒక ఉదాహరణ రాయండి.

4. $x^2 - 4\sqrt{3}\,x + 9 = 0$ వర్గ సమీకరణము యొక్క మూలాల మొత్తము, లబ్ధములను కనుగొనండి.

5. $\sqrt{3}, \sqrt{6}, \sqrt{9}, \sqrt{12}, \ldots..$ శ్రేఢి ఒక అంకశ్రేఢి అవుతుందా? కారణాన్ని వివరించండి.

6. రేఖీయ సమీకరణాల జత $x - y = 2$ మరియు $x + y = 4$, కు $x = a$ మరియు $y = b$ సాధనలు అయిన $a$, $b$ విలువలను కనుగొనండి.

7. $x^2 - 4$ వర్గ బహుపది యొక్క శూన్యాలకు, గుణకాలకు మధ్య గల సంబంధాన్ని సరిచూడండి.

## SECTION - II

*(Marks : 6×2=12)*

సూచనలు : (i) ఈ క్రింద ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు కేటాయించబడినవి.

8. $y = p(x) = x^3 - 2x + 3$ బహుపదికి సంబంధించిన క్రింది పట్టికను నింపండి.

| $x$ | $-1$ | $0$ | $1$ | $2$ |
|---|---|---|---|---|
| $x^3$ | | | | |
| $-2x$ | | | | |
| $3$ | | | | |
| $y$ | | | | |
| $(x, y)$ | | | | |

9. $\log\frac{162}{343} + 2\log\frac{7}{9} - \log\frac{1}{7} = \log 2$ అని చూపండి.

10. $kx^2 - 2kx + 6 = 0$ సమీకరణానికి మూలాలు సమానమైన, $k$ విలువను కనుగొనండి.

11. 7, 10, 13, ......, 184 అంకశ్రేఢిలో చివరి నుండి 7వ పదమును కనుగొనండి.

12. ఒక చంద్రగ్రహణమును సూచించు పటములో సూర్యుడు, భూమి, చంద్రునిల స్థానములు వరుసగా $(-4, 6)$, $(k, -2)$ మరియు $(5, -6)$ లచే సూచించబడిన, $k$ విలువను కనుగొనండి.

13. $3x + 4y = 11$ ఒక రేఖీయ సమీకరణము. దీనితో జ్యామితీయంగా సమాంతర రేఖలను మరియు ఖండన రేఖలను ఏర్పరచే రెండు చరరాశులలోని రేఖీయ సమీకరణాలను రాయండి.

## SECTION - III

*(Marks : 4×4=16)*

సూచనలు :

(i) క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(ii) ఈ సెక్షన్‌లో ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఈయబడినది.

(iii) ప్రతి ప్రశ్నలో ఇవ్వబడిన రెండు సమస్యలలో ఏదేని ఒకదానిని ఎన్నుకొని సమాధానము రాయండి.

(iv) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు కేటాయించబడినవి.

14. $(-2, 1)$ మరియు $(7, 4)$ బిందువులను కలిపే రేఖా ఖండమునకు త్రిథాకరణ బిందువులను కనుగొనండి.

(లేదా)

రెండు వరుస సరిసంఖ్యల వర్గముల మొత్తము 580. దీనికి సరియైన వర్గసమీకరణము రాసి, దాని నుండి ఆ సంఖ్యలను కనుగొనండి.

15. $\sqrt{3}+\sqrt{5}$ ఒక కరణీయ సంఖ్య అని చూపండి.

(లేదా)

ఏదయిన ధన పూర్ణసంఖ్య యొక్క ఘనం $8m$ లేదా $8m+1$ లేదా $8m+3$ లేదా $8m+5$ లేదా $8m+7$ రూపంలో ఉంటుందని చూపుము.

16. $x + 2y = 10$ మరియు $2x + 4y = 8$ సమీకరణాలకు రేఖాచిత్రాలను గీచి, సాధన కనుగొనుము.

(లేదా)

$A = \{x : x$ అనేది ఖచ్చిత వర్గసంఖ్య , $x < 50,\ x \in N\}$

$B = \{x : x = 8m + 1,$ దీనిలో $m \in W,\ x < 50,\ x \in N\}$

అయిన $A \cap B$ ని కనుగొని దీనిని వెన్ చిత్రం ద్వారా ప్రదర్శించండి.

17. రెండంకెల సంఖ్యలలో 3 చే భాగింపబడి 2 చే భాగింపబడని సంఖ్యల మొత్తమును కనుగొనుము.

(లేదా)

కావలసిన మొత్తం పెన్సిళ్ళ సంఖ్యను $4x^4 + 2x^3 - 2x^2 + 62x - 66$ సూచించును. ఒక్కో పెట్టెలో $x^2 + 2x - 3$ పెన్సిళ్ళు ఉన్నచో మొత్తము పెన్సిళ్ళ కొరకు ఎన్ని పెట్టెలు కొనాలి?

---